TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 249 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ ఆదివారం.05.04.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## గురుకులలో విద్యార్థుల ర్యాగింగ్




గంగాధర :అమృత్ తెలంగాణ: ఇంజనీరింగ్, వైద్య, విద్య కళాశాలల్లోనే కాదు.. ప్రభుత్వ గురుకుల పాఠశాలలోనూ ర్యాగింగ్ భూతం ఆవరించింది. తమకు మర్యాద ఇవ్వడం లేదనే అక్కసుతో 9 వ తరగతికి చెందిన 15 మంది విద్యార్థులను టెన్త్ చదివే విద్యార్థులు అర్ధరాత్రి వేళ ఒక్కొక్కరిని తమ హాస్టల్ గదికి పిలిచి ర్యాగింగ్ కు పాల్పడి చితకబాధిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. గంగాధర మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో అర్ధరాత్రి సమయంలో విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడిన సంఘటనలో 15 మంది విద్యార్థులు గాయపడ్డారు.

ఈ గురుకులంలో విద్యాభ్యాసం చేసే 9,10 వ తరగతి చదివే విద్యార్థుల మధ్య గత కొంత కాలంగా ఘర్షణ చోటు చేసుకున్నట్టు పోలీసులు, అధికారుల విచారణలో వెల్లడైయ్యింది. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో టెన్త్ చదివే కొంత మంది విద్యార్థులు 9 వ తరగతి చదివే విద్యార్థులు కొందరు తమ మర్యాద ఇవ్వడం లేదనే అక్కసుతో ఒక్కొక్కరిని తమ హాస్టల్ గదికి పిలిచి వెకిలి చేష్టలకు పాల్పడి ర్యాగింగ్ కు పాల్పడినట్టు బాధిత విద్యార్థులు ఆరోపించారు. ఈ ర్యాగింగ్ ఘటనలో 15 మంది 9 వ తరగతి విద్యార్థులు టెన్త్ విద్యార్థులు కొట్టిన దెబ్బలకు స్వల్పంగా గాయపడగా, వీరిని రెవెన్యూ, పోలీసు అధికారులు శనివారం ఉదయం గంగాధర సివిల్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. అయితే ఇందులో ఇద్దరు విద్యార్థులకు బలమైన గాయాలు కావడంతో కరీంనగర్ సివిల్ ఆస్పత్రికి తరలించారు. అయితే గురుకులంలో శుక్రవారం రాత్రి ఇంత పెద్ద సంఘటన చోటు చేసుకున్నా.. పాఠశాలలో రాత్రి పూట విధుల్లో ఉన్న ఉపాధ్యాయుడు నిద్రలోకి జారుకోవడంతో 10 వ తరగతి విద్యార్థులు కొందరి రెచ్చిపోయి ఈ దుశ్చర్యకు పాల్పడినట్టు అధికారుల విచారణలో నిగ్గు తేలింది.

గురుకుల పాఠశాలలో కొరవడిన ప్రిన్సిపల్ పర్యవేక్షణ లోపం, ఉపాధ్యాయుల తప్పదం వల్ల పాఠశాలలో ర్యాగింగ్ చోటు చేసుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. నాణ్యమైన విద్య అందుతుందని గురుకుల పాఠశాలకు పంపితే తమ పిల్లలను రాత్రి వేళలో పడుకునే హాస్టల్ గదికి పిలిచి వెకిలి చేష్టలకు పాల్పడి చితకబాధారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఈ విషయంపై ఎంఈవో ప్రభాకర్ రావు, పోలీసులు రహస్య విచారణ చేపట్టి జరిగిన సంఘటనను బయటకు పొక్కకుండా ప్రయత్నం చేశారనే ఆ రోపణలు ఉన్నాయి. అయితే విషయం తెలిసిన విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఎదుట చేరి ఆందోళనకు దిగడంతో జరిగిన సంఘటన వెలుగులోకి వచ్చింది.

విద్యార్థులు, తల్లిదండ్రులను విచారించిన తహసీల్దార్

బాలుర గురుకుల పాఠశాలలో జరిగిన విద్యార్థుల ర్యాగింగ్ పై స్థానిక తహసీల్దార్ అంబటి రజిత విచారణ జరిపారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులను తహసీల్దార్ కార్యాలయంలో విచారించి వివరాలు రాబట్టారు. 9 వ తరగతి విద్యార్థులు తమకు రెస్పెక్టు ఇవ్వడంలేదనే దృష్టితో తమపై రాత్రి ర్యాగింగ్ చేస్తూ దాడికి పాల్పడి చితకబాధినట్టు బాధిత విద్యార్థులు ఆరోపించారు. ప్రిన్సిపల్, ఉపాధ్యాయుల నిర్లక్ష్యం వల్లే ఈ సంఘటన చోటు చేసుకుందని, రాత్రి విధుల్లో ఉన్న ఉపాధ్యాయున్ని సస్పెండ్ చేయాలని, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అందరిని బదిలీ చేయాలని తల్లిదండ్రులు ఇచ్చిన లిఖిత పూర్వక ఫిర్యాదును జత చేస్తూ జిల్లా కలెక్టర్, డీఆర్వోకు నివేదిక పంపడం జరిగిందని తహసీల్దార్ అంబటి రజిత వివరించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకునే విధంగా జిల్లా కలెక్టర్ కు నివేదిక పంపామని ఆమె తెలిపారు.

## ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లి మున్సిపాలిటీలు బీఆర్ఎస్ కైవసం




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: దాదాపు రెండు నెలలుగా కొనసాగుతున్న రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం, మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపల్ ఛైర్మన్ల ఎన్నికపై ఉత్కంఠకు తెరపడింది. హైడ్రామా మధ్య ఈ రెండు మున్సిపాలిటీలను బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్‌గా టేకుల సుదర్శన్‌రెడ్డి... వైస్ ఛైర్మన్‌గా బీజేపీ కౌన్సిలర్ ముత్యాల శ్యామల ఎన్నికయ్యారు. మంచిర్యాల జిల్లాలో మంత్రి వివేక్ వెంకట స్వామి నియోజకవర్గం చెన్నూరులోని క్యాతనపల్లి మున్సిపల్ పీఠం బీఆర్ఎస్– సీపీఐ కూటమి వశమైంది. ఛైర్మన్ పదవికి శనివారం జరిగిన ఎన్నికలో బీఆర్ఎస్ కౌన్సిలర్ గొడిసెల సంధ్యారాణి విజయం సాధించారు. మెజారిటీ కౌన్సిలర్లు ఆమెకు మద్దతు తెలిపారు. వైస్ ఛైర్మన్ పదవి కూడా బీఆర్ఎస్ మద్దతుతో సీపీఐ గెలుచుకుంది. ఆ పార్టీ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత వైస్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు.

## తెలంగాణ పోలీసుల హ్యాట్రిక్ విజయం



హైదరాబాద్ అమృత్ తెలంగాణ: తెలంగాణ పోలీసు బృందాలు అల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో వరుసగా మూడోసారి ఓవరాల్ ఛాంపియన్ ట్రోఫీని గెలుచుకుని హ్యాట్రిక్ సాధించాయి. సీఐడీ పర్యవేక్షణలో నిరంతర శిక్షణతో ఈ విజయం నమోదు చేశాయి. వరుస విజయాలతో జాతీయ స్థాయిలో తెలంగాణ పోలీసులు మరో సారి తమ ప్రతిభ చాటుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర పోలీసు బృందానికి శుక్రవారం అభినందనలు తెలిపారు. డీజీపీ శివధర్ రెడ్డి, సీఐడీ అడిషనల్ డీజీ చారు సిన్హాను అభినందించారు. ఈ విజయం రాష్ట్ర పోలీసుల కృషి, క్రమశిక్షణకు నిదర్శనమని తెలిపారు. 2024లో ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో, 2025లో జార్ఖండ్‌లోని రాంచీలో, 2026లో మహా రాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జరిగిన 69వ అఖిల భారత పోలీస్ డ్యూటీ మీట్‌లో వరుసగా తెలంగాణ ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది. ఈసారి నాగ్‌పూర్‌లో జరిగిన 69వ పోలీస్ డ్యూటీ మీట్‌లో రాష్ట్ర బృందం అద్భుత ప్రదర్శన కనబర్చింది. ఓవరాల్ ఛాంపియన్ ట్రోఫీతో పాటు యాంటీ–సాబోటేజ్ చెక్, వీడియోగ్రఫీ, కంప్యూటర్ అవేర్‌నెస్ విభాగాల్లో విజేతగా నిలిచింది. శాస్త్రీయ దర్యాప్తు సహాయాలు, పోలీస్ ఫోటోగ్రఫీ విభాగాల్లో రన్నరప్ సాధించింది.

## 5 రాష్ట్రాల్లో ఎన్నికలు.. వారికి సెలవు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ఏప్రిల్‌లో పోలింగ్ రోజుల్లో ప్రత్యేక సెలవు ఇచ్చింది. ఆయా రాష్ట్రాల్లో ఓటు వేయడానికి వెళ్లే ఓటర్లకు ఇది వర్తిస్తుంది. రాష్ట్రంలో ఫ్యాక్టరీలు, షాపులు, సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు జీతంతో కూడిన సెలవు ప్రకటించింది. కాగా అసోం, కేరళ, పుదుచ్చేరి ఎన్నికలు– ఏప్రిల్ 9న హాలీడే, తమిళనాడు -- ఏప్రిల్ 23న, వెస్ట్ బెంగాల్ -- ఏప్రిల్ 23 / 29న సెలవు ఇచ్చింది.

## అవన్నీ అవాస్తవాలే.. కాంగ్రెస్‌పై మోదీ విమర్శలు..



తిరువనంతపురం:అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ పార్టీ అవాస్తవాలు ప్రచారం చేస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ మండిపడ్డారు. కేరళలోని పథనంథిట్టలోని తిరువళ్ల మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల ప్రచారంలో మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. కేరళలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైందని, బిజెపి నేతృత్వంలోని ఎన్డిఎ అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే.. ఈశాన్య రాష్ట్రాల తరహాలో అభివృద్ధి ప్రాజెక్టులు చేపడతామని అన్నారు. పశ్చిమాసియా అంశంపై కాంగ్రెస్ నేతలు భయాన్ని సృష్టించే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు.

జనాభా నియంత్రణ వల్ల దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ సీట్లు కోల్పోతాయని వస్తోన్న వాదనలు అవాస్తమని తేల్చి చెప్పారు. ఈ ప్రాజెక్టు కొత్త అవకాశాలు తీసుకురాగలదని పేర్కొన్నారు. ఇది శబరిమలకు ప్రత్యక్ష అనుసంధానాన్ని మెరుగుపరుస్తుందని, స్థానిక వ్యాపారులకు కొత్త ఊపునిస్తుందని చెప్పారు. యువతకు కొత్త ఉపాధి మార్గాలను తెలుస్తుందని వివరించారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అసంపూర్తిగా వదిలేసిందని విమర్శించారు. బిజెపి డబుల్ ఇంజిన్ సర్కార్ అధికారంలోకి వస్తే.. ఇలాంటి అడ్డంకులన్నీ తొలగిపోతాయన్నారు.

## పినరయి విజయన్ దక్షిణ భారతదేశ ఆశాకిరణం: నటుడు ప్రకాష్ రాజ్




కన్నూర్: అమృత్ తెలంగాణ: దేశవ్యాప్తంగా అన్యాయం, అసమానతలు పెరుగుతున్న సమయంలో కేరళ రాష్ట్రం అభివృద్ధి, సౌభ్రాతృత్వానికి హరితాండవంగా నిలుస్తోందని ప్రముఖ నటుడు ప్రకాష్ రాజ్ అన్నారు. కన్నూర్‌లో జరిగిన ఒక సాంస్కృతిక కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్లుగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ దక్షిణ భారతదేశానికి ఆశాకిరణంగా నిలిచారని ప్రకాష్ రాజ్ ప్రశంసించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రాజీలేని ధోరణి తీసుకోవడంలో ఆయన చూపుతున్న దృఢత్వం అభినందనీయమని పేర్కొన్నారు. మతతత్వానికి వ్యతిరేకంగా నిలబడే నాయకులు దేశానికి అవసరమని, దక్షిణ భారత ముఖ్యమంత్రులు ఈ విషయంలో కఠిన వైఖరి అవలంబిస్తున్నారని ఆయన అన్నారు. బీజేపీకి భయపడని నాయకత్వం అవసరమని కూడా వ్యాఖ్యానించారు. రాబోయే ఐదేళ్ల పాటు పినరయి విజయన్ పదవిలో కొనసాగాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపారు.

ప్రకాష్ రాజ్ ప్రసంగం జరుగుతున్న సమయంలో ముఖ్యమంత్రి పినరయి విజయన్ వేదికపై ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత టి.పద్మనాభన్ కూడా పాల్గొని ముఖ్యమంత్రిపై తన గౌరవాన్ని వ్యక్తం చేశారు. అలాగే ప్రముఖ నటుడు కమల్ హాసన్ వీడియో సందేశం ద్వారా కార్యక్రమానికి మద్దతు తెలిపారు. యువ ర్యాపర్ వేదన్ సంగీత ప్రదర్శనతో సభ ఆకట్టుకుంది. సాంస్కృతిక, సామాజిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆ పాపం కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలదే: బండి సంజయ్



అమృత్ తెలంగాణ: హుజూరాబాద్ లో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని భారతీయ జనతా పార్టీ వ్యతిరేకిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన స్థలం జనావాసాలకు దగ్గరగా ఉండటమే కాకుండా వన్యప్రాణులు కూడా ఉండటమే అందుకు కారణమని చెప్పారు. హుజూరాబాద్ ప్రజల ఆందోళనను అర్థం చేసుకుని చెత్త డంపింగ్ యార్డ్ స్థలాన్ని జనావాసాలు లేని ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో హుజూరాబాద్ ప్రజలతో కలిసి బీజేపీ పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని హెచ్చరించారు. హుజూరాబాద్ సమీపంలో చెత్త డంపింగ్ యార్డును ఏర్పాటు చేయాలనే పాపం కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులు చేసిన తప్పిదమేనని బండి మండిపడ్డారు. గత పాలకులు ఇక్కడే డంపింగ్ యార్డును ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తే... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆచరణలోకి తీసుకువచ్చిందన్నారు. ఆనాడు డంపింగ్ యార్డును హుజూరాబాద్ సమీపంలోనే ఏర్పాటు చేయాలని చెప్పిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులే ఈరోజు అందుకు భిన్నంగా ఆందోళనలు చేయడం సిగ్గు చేటన్నారు బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డితోపాటు స్థానిక బీజేపీ నేతలతో కలిసి సిర్సపల్లి, రంగాపూర్ సమీపంలోని డంపింగ్ యార్డు స్థలాన్ని పరిశీలించారు. రోడ్డుకు ఆనుకుని ఉన్న స్థలంలో హుజూరాబాద్ మున్సిపాలిటీ శివారు ప్రాంతమైన సిర్సపల్లి, రంగాపూర్ సమీపంలో చెత్త డంపింగ్ యార్డును ఏర్పాటు చేస్తుండటంతో హుజూరాబాద్ ప్రజలకు తీవ్రమైన హానీ చేకూరే ప్రమాదముందని ఈ సందర్భంగా స్థానికులు బండి సంజయ్ ద్రుష్టికి తీసుకొచ్చారు. డంపింగ్ యార్డు ప్రాంతంలోనున్న గుట్టల్లో నెమళ్లు, పక్షులు సహా నిత్యం వన్యప్రాణులు సంచరిస్తున్నాయని చెప్పారు.

## కిషన్ రెడ్డి తెచ్చిన ప్రాజెక్టులపై చర్చకు సిద్ధం: మహేష్ కుమార్



ఢిల్లీ: అమృత్ తెలంగాణ: బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ముద్దాయిగా నిరూపించబడ్డారని శిక్ష తప్పదని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఫార్ములా– ఈ కార్ రేసులో కెటిఆర్ తప్పు చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..మూసి సుందరీకరణను బిఆర్ఎస్ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయొద్దు అని సూచించారు. తెలంగాణకు కిషన్ రెడ్డి తెచ్చిన ప్రాజెక్టులపై చర్చకు సిద్ధం అని సవాల్ విసిరారు. కేంద్రం దగ్గర బిసి బిల్లు ఎందుకు పెండింగ్ లో ఉందో చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రయత్నిస్తే బిసి బిల్లు ఆమోదం పొందుతుందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# పాఠశాలలపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## విద్యా ప్రమాణాలు, మధ్యాహ్న భోజనం నాణ్యతపై ప్రత్యేక దృష్టి



మధ్యాహ్నం భోజనం పరిశీలిస్తున్న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్




సమావేశంలో మాట్లాడుతున్న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



హాజరైన గ్రామస్తులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలం దిగ్నూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన నాణ్యతను స్వయంగా పరిశీలించారు. పాఠశాలలో వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని నిర్వాహకులకు ఆదేశించారు. వంటగది పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పాత్రలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సూచించారు. భోజన నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న తాగునీటి సదుపాయాలను పరిశీలించిన కలెక్టర్, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నీటి నిల్వ ట్యాంకులను నిరంతరం శుభ్రపరచాలని సూచించారు. పాఠశాల గదులు, మరుగుదొడ్ల నిర్వహణపై సమీక్ష నిర్వహించిన ఆయన, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణంలో విద్యనందించాలని ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యా పురోగతిపై ఉపాధ్యాయులు, అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామంలో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, మౌనిక, పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నూర్ సింగ్, సూపరింటెండెంట్ ఇంజినీరింగ్ శ్రవణ్ కుమార్, ఈఈ చంద్రమోహన్, డీఈఈ రమణ, ఏఈఈ దివాకర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ రాజర్షి షా సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సమావేశానికి హాజరైన అధికారులు

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 6న జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో, ఏర్పాట్లను అత్యంత పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పలు ఆదేశాలు, సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రారంభోత్సవాలు, శిలాఫలకాల ఆవిష్కరణ వద్ద ప్రోటోకాల్ పాటించాలని, కేటాయించిన విభాగం వద్దనే ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉండాలని స్పష్టం చేశారు. మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ, ఇతర సర్టిఫికేషన్ అందజేత వంటి కార్యక్రమాలను నిర్ణీత సమయంలోగా, క్రమశిక్షణతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వేదిక వద్ద తాగునీరు, సీటింగ్. పార్కింగ్, ఇతర ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. హెలిప్యాడ్ వద్ద, విఐపి గ్యాలరీలో కఠినమైన భద్రతా ప్రమాణాలు పాటించాలని, అనుమతి ఉన్న వారు మాత్రమే అక్కడ ఉండేలా చూడాలని రెవెన్యూ, పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, డిఆర్డీఓ రవీందర్, వివిధ శాఖల ఈఈలు, తహాశీల్దార్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు స్వాగతం పలుకుతున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



నివాళులు అర్పిస్తున్న పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు కాంగ్రెస్ నాయకులు



పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా పత్రాలను అందుకుంటున్న మావల సర్పంచ్ శేఖర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ డీసీసీ నూతన కార్యవర్గం,యాక్షన్ కమిటీ మీటింగ్ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాకు విచ్చేసిన టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఏఐసిసి సెక్రెటరీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ సచిన్ సావంత్ కి మావల బైపాస్ వద్ద పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి ఘన స్వాగతం పలికిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్ జిల్లా ముఖ్య నేతలతో కలిసి మహేష్ కుమార్ గౌడ్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం జిల్లా జరిగిన యాక్షన్ కమిటీ మీటింగ్ లో మహాత్మ గాంధీ, బాబా సాహెబ్ అంబెడ్కర్ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ చేతులమీదుగా ఇటీవల నూతనంగా నియమితులైన డిసిసి కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేసి అభినందనలు తెలియజేసారు. కరుడుగట్టిన కాంగ్రెస్ కార్యకర్తల వల్లే తాము తెలంగాణలో అధికారంలోకి వచ్చామని.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లకు పైగా గెలుస్తామని అన్నారు. బీఆర్ఎస్ నిర్భంద పాలనలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు కేసుల పాలలై లాఠీలు దెబ్బలు తిన్నారని చెప్పారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ గెలిచి రాహుల్ ప్రధానమంత్రి అవుతారని పేర్కొన్నారు. సన్నబియ్యం పథకం దేశంలోనే చారిత్రాత్మకమన్నారు .ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు –రైతు భరోసాతో వ్యవసాయానికి మంచి రోజులు తెచ్చామని గుర్తుచేశారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు.

# ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ





పరిశీలిస్తున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ ఎస్పీ దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఈ నెల 6వ తేదీ, సోమవారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి పిప్రి పర్యటన సందర్భంగా నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహజాన్ ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సభ ప్రాంగణం, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ మళ్లింపు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. విధుల్లో పాల్గొనే సిబ్బందికి కేటాయించిన స్థలాలు, ప్రజల కోసం ఏర్పాటు చేసిన గ్యాలరీలను కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు. సభను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భద్రతా పరంగా ఎలాంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.

# జిల్లాలో పర్యటించిన స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ సభ్యురాలు ప్రమీల అగర్వాల్






నిర్మల్ జిల్లా ఏప్రిల్ 4 అమృత్ తెలంగాణ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ చైల్డ్ రైట్స్ సభ్యురాలు ప్రమీల అగర్వాల్ శనివారం జిల్లాలో పర్యటించారు. ముందుగా మామడ మండలంలోని జగదాంబ తండాలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రంలోని రికార్డులను పరిశీలించి, పిల్లలతో మాట్లాడి వారి పరిస్థితులను తెలుసుకున్నారు. పిల్లలకు సరైన సమయంలో పోషకాహారం అందించాలని సూచించారు. అనంతరం ఆమె, కొండాపూర్ లోని బాలసధనం (చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్) ను సందర్శించి, అక్కడ వసతి పొందుతున్న పిల్లలతో మాట్లాడారు. పిల్లలను సక్రమంగా చూసుకోవాలని, వారికి ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో జిల్లా సంక్షేమ అధికారి వినూత్న, సీడబ్ల్యూసీ మెంబర్ శ్రీలత, జిల్లా బాలల సంరక్షణ అధికారి మురళి, బాలసదనము సూపరిండెంట్ వైష్ణవి , సూపర్వైజర్ రజిని, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మన ఇసుక వాహనం అప్లికేషన్ ప్రారంభం

## తహసీల్దార్ లాగిన్స్, OTPS హెల్ప్‌డెస్క్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ప్రజలకు ఇసుక రవాణా సేవలను మరింత సులభతరం చేయడం మరియు పారదర్శకతను పెంపొందించడం లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన "మన ఇసుక వాహనం" వెబ్, మొబైల్ అప్లికేషన్‌ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం అధికారికంగా ప్రారంభించారు. బోరజ్ తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ ట్రాన్సిట్ పాస్ సిస్టమ్ (OTPS) హెల్ప్ డెస్క్‌ను సందర్శించి ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ లాగిన్ విధానం, సేవల వినియోగంపై అధికారులకు మార్గదర్శకాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీవో స్రవంతి, మైనింగ్ ఏడి రవీందర్, తహసీల్దార్ రాజేశ్వరి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కోరుట్ల బార్ అసోసియేషన్ ఎన్నికలు

## సమాప్తం..ఫలితాలు ప్రకటించిన ఎన్నిక అధికారులు..

కోరుట్ల అమృత్ తెలంగాణ ఏప్రిల్ 04: కోరుట్ల బార్ అసోసియేషన్ (బి ఏ కే) ఎన్నికలు 2026--2027 । ఈ రోజు జరిగిన కోరుట్ల బార్ అసోసియేషన్ ఎన్నికలు ఈ రోజు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు శాంతియుతంగా,నిర్వహించబడినవి. సభ్యులు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల అధికారులు

1. ముబీన్ పాషా
2. గోసికోడ సురేష్
3. సింత సూర్య నారాయణ ప్రసాద్ తెలిపారు

ఫలితాలు క్రింది అభ్యర్థులు ఎన్నికైనట్లు ప్రకటించడమైనది:

ప్రెసిడెంట్: తోట ఆంజనేయులు

జాయింట్ సెక్రటరీ: కడకుంట్ల దినేష్

ట్రెజరర్: చింతకింది ప్రేమ్ కుమార్

స్పోర్ట్స్ సెక్రటరీ: సుతారి నవీన్ కుమార్

లైబ్రరీ సెక్రటరీ: రసబత్తుల రాజశేఖర్

ఇక, కొన్ని పదవులకు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు :

వైస్ ప్రెసిడెంట్ –అంబల్ల నాగ నిర్మల, జనరల్ సెక్రటరీ–సుతారి శ్రీనివాస్, కల్చరల్ సెక్రటరీ–ఎం.డి. ఫసీయొద్దిన్, సీనియర్ , జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్.

1. అడేపు వినోద్ కుమార్
2. తౌకల రమేష్
3. చిలువేరి రాజ్‌శేఖర్
4. వాసాలఏచాప వందన
5. మద్దెల రోజా

జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్:

1. చిట్యలశివ కుమార్
2. సర్ఫాజ్ పాషా
3. కె. వివేక్
4. పి. ఉమ
5. టి. శ్రావణి

ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి కాసుల పావని గారు నూతన సభ్యులకు అభినందనలు తెలిపారు.

ఎలక్షన్ ఆఫీసర్స్

కోరుట్ల బార్ అసోసియేషన్

1. ఎం.డి. మెబీన్ పాషా
2. గోసికొండ సురేష్
3. సూర్యనారాయణ ప్రసాద్. సి హెచ్.

# వివాహ మహోత్సవంలో పాల్గొన్న డాక్టర్ రఘు



మలాపూర్ అమృత్ తెలంగాణ ఏప్రిల్ 04: మల్లాపూర్ మండలం వివి రావు పేట గ్రామానికి చెందిన వేల్పుల రాజం గంగరాజు కుమారుని వివాహం రాయికల్ మండలం ఇటిక్యాలలో శనివారం జరగగా ఈ వేడుకకు నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు గారు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు రేండ్ల రాజన్న, నల్ల వెంకటేష్, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వివో నూతన భవనానాలా నిర్మాణానికి భూమి పూజ..శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్..



ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ కు పుష్పగుచ్ఛ అందజేసి స్వాగతం పలుకుతున్న మహిళా సంఘాల నాయకులు



దొంగురుగాం గ్రామంలో గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్,



వివో నూతన భవనాలకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్, సర్పంచ్ సుధాకర్,

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఏప్రిల్ 4 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని చాక్పల్లి గ్రామపంచాయతీలో గల పాత కొత్త దొంగురుగాం గ్రామాలలో శనివారం ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్, సర్పంచ్ సుధాకర్, చేతుల మీదుగా రెండు బిల్డింగులకు 10 లక్షల చొప్పున SHG నిధులు 20 లక్షలతో (వివో)నూతన భవనల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వెంగల్ రావు, బిజెపి కుంటాల మండల అధ్యక్షుడు నవీన్, ఎంపీడీవో పుష్పలత,, ఏపీఎం గంగామణి, ఎంపీఓ తిరుపతిరెడ్డి, ఆర్ ఐ సుమలత, ఉప సర్పంచ్ ప్రవీణ్ పటేల్, పంచాయతీ కార్యదర్శి నరేష్, సూర్య వంశీ లక్ష్మణ్ పటేల్, కళ్యాణ్ పటేల్, అడ్డిగా సతీష్, సంతోష్, నారాయణరావు పటేల్, డోక్రా మహిళలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# ట్రాన్స్‌జెండర్‌లకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





జగిత్యాల అమృత్ తెలంగాణ ఏప్రిల్ 04: ట్రాన్స్‌జెండర్‌ల సామాజిక, ఆర్థిక సాధికారత దిశగా తెలంగాణ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ట్రాన్స్‌జెండర్‌లకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని శనివారం హైదరాబాద్ లోని గచ్చిబౌలి లో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ ఇనిస్టిట్యూట్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు ట్రాన్స్‌జెండర్‌లకు గౌరవప్రదమైన జీవనం అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇప్పటికే ట్రాఫిక్ సిగ్నల్ల వద్ద ట్రాఫిక్ నియంత్రణ, మెట్రోలో సెక్యూరిటీ గార్డులుగా ట్రాన్స్‌జెండర్‌లను నియమించినట్లు గుర్తుచేశారు. ఇప్పుడు స్వయం ఉపాధికి దోహదపడేలా మూడు ముఖ్య రంగాల్లో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. కార్ డ్రైవింగ్, హోటల్ మేనేజ్‌మెంట్, డ్రోన్ పైలట్ శిక్షణల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించనున్నామని పేర్కొన్నారు. మారుతి డ్రైవింగ్ స్కూల్ సహకారం తో డ్రైవింగ్ శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. డ్రోన్ టెక్నాలజీ ప్రాధాన్యం రోజురోజుకూ పెరుగుతోందని, ఫోటోలు, వీడియోలు చిత్రీకరణతో పాటు వ్యవసాయంలో పిచికారీ, వివాహాలు మరియు ఇతర ఈవెంట్‌లలో విస్తృతంగా వినియోగం పెరిగిందని మంత్రి వివరించారు. ఈ శిక్షణతో ట్రాన్స్‌జెండర్‌లు భవిష్యత్ టెక్నాలజీ రంగంలో ముందుకు సాగవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 91 మంది ట్రాన్స్‌జెండర్‌లు లబ్ధి పొందనుండగా, రూ.17.72 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం సహాయం చేయడం మాత్రమే కాదు, అవకాశాలను సృష్టించడం లక్ష్యంగా ముందుకు సాగుతోంది. వాగ్దానాలు కాదు, అమలు ద్వారా నమ్మకం కల్పిస్తాం అని మంత్రి స్పష్టం చేశారు. ట్రాన్స్‌జెండర్‌లు సమాజంలో సమాన హక్కులతో ముందుకు సాగాలని, వారిని ఓటర్లుగా కాకుండా భాగస్వాములుగా గుర్తిస్తున్నామని తెలిపారు. సామాజిక న్యాయం, ఆర్థిక బలం ద్వారా నిజమైన అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ట్రాన్స్‌జెండర్ సమాజానికి మంత్రి అడ్లూరి సందేశం ఇస్తూ, "మీ ప్రతిభే మీ భవిష్యత్తు. శిక్షణను అవకాశంగా మలచుకుని స్వయం ఉపాధితో ఆత్మగౌరవ జీవితం సాధించండి. ప్రభుత్వం మీ వెన్నంటే ఉ ంటుంది" అని పిలుపునిచ్చారు. .తెలంగాణ మోడల్ ప్రత్యేకత అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడం, నైపుణ్యాభివృద్ధి ద్వారా స్థిర జీవనోపాధి అందించడం, సామాజిక సమానత్వానికి ప్రాధాన్యం ఇవ్వడం అని పేర్కొన్నారు. ట్రాన్స్‌జెండర్ అభివృద్ధిలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్,పిడబ్ల్యూ డి ఎస్ అండ్ టి గోపి డైరెక్టర్ శైలజ,ఎన్ఐటీహెచ్ యం డైరెక్టర్ ప్రొఫెసర్ వి. వెంకట రమణ, తెలంగాణ రాష్ట్ర ఏవియేషన్ అకాడమీ సెక్రటరీ అండ్ సి ఈ ఓ కెప్టెన్ ఎస్.ఎన్. రెడ్డి, శేరిలింగంపల్లి డీసీపీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాతనపల్లి మున్సిపల్ పాలకవర్గం ఎన్నిక

## : జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య






అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ ఏప్రిల్ 4, 2026: మున్సిపల్ సాధారణ ఎన్నికల నేపథ్యంలో క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ల పరోక్ష ఎన్నికలు నిర్వహించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. శనివారం క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన ఎన్నిక కార్యక్రమానికి బెల్లంపల్లి సబ్ కలెక్టర్, ఎన్నికల పరిశీలకులు మనోజ్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ పాలకవర్గం పరోక్ష ఎన్నికకు ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు ప్రత్యక్ష ప్రసారం ఏర్పాట్లుహొహొచేయడం జరిగిందని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ గా గొడిసెల సంధ్యారాణి, వైస్ చైర్ పర్సన్ గా మిట్టపెల్లి సరిత లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో డాక్టర్ రఘు సుడిగాలి





పర్యటన జగిత్యాల అమృత్ తెలంగాణ ఏప్రిల్ 04: జిల్లాలో శనివారం నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు సుడిగాలి పర్యటన జరిపారు. రాయికల్ ఇటిక్యాలకు చెందిన అనుపురం నాగేశ్ గౌడ్ రేవతి కుమారుని వివాహం శనివారం జరగగా డాక్టర్ రఘు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. రాయికల్ లోని జగిత్యాల రోడ్డులో గల జీజీ గార్డెన్స్ లో జరిగిన వివాహ మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేష్ గౌడ్, నందం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సతీష్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, రేండ్ల రాజన్న, నల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా రాయికల్ మండలం ఇటిక్యాలకు చెందిన అనుపురం నాగేశ్ గౌడ్ రేవతి కుమారుని వివాహం శనివారం జరగగా డాక్టర్ రఘు గారు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. రాయికల్ లోని జగిత్యాల రోడ్డులో గల జీజీ గార్డెన్స్ లో జరిగిన వివాహ మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేష్ గౌడ్, నందం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సతీష్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, రేండ్ల రాజన్న, నల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన అనుపురం నాగేశ్ గౌడ్ రేవతి కుమారుని వివాహం శనివారం జరగగా డాక్టర్ రఘు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. రాయికల్ లోని జగిత్యాల రోడ్డులో గల జీజీ గార్డెన్స్ లో జరిగిన వివాహ మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేష్ గౌడ్, నందం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సతీష్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, రేండ్ల రాజన్న, నల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. రాయికల్ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి వద్ద శనివారం నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు తేనెటి విందును స్వీకరించారు. ఓ శుభకార్యానికి హాజరు కావడానికి వెళ్తున్న సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి కోరిక మేరకు ఆయన కార్యాలయం వద్ద కాసేపు సేద తీరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేండ్ల రాజన్న, నల్ల వెంకటేష్ తదితరులున్నారు. కాగా జగిత్యాల మున్సిపల్ కౌన్సిలర్ కొక్కు గంగాధర్ ఇటీవల మాతృవియోగం చెందగా శనివారం నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు పరామర్శించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో వారి నివాసానికి వెళ్లి పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన వెంట నాయకులు రేండ్ల రాజన్న, నల్ల వెంకటేష్ తదితరులున్నారు.

# గోదావరి పుష్కరాల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలి

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద





అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ ఏప్రిల్ 4, 2026: గోదావరి పుష్కరాల నిర్వహణకు పూర్తి కార్యచరణ సిద్ధం చేయాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శనివారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలోని గోదావరి నది తీరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు, చెన్నూర్ తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, దేవాదాయ, విద్యుత్, రహదారులు భవనాల శాఖల అధికారులు, సంబంధిత అధికారులతో పుష్కర ఘాట్ ఏర్పాటు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు దక్షిణాది కుంభమేళా తరహాలో ఉంటాయని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గోదావరి నది పరివాహకంలో అనువైన ప్రాంతాలలో పుష్కరాల ఏర్పాట్ల కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు, ప్రజా రవాణా వ్యవస్థ, పుష్కర ఘాట్ ప్రాంతాలలో లైటింగ్, త్రాగునీటి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. విద్యుత్ ఏర్పాట్లలో భాగంగా చెన్నూర్ పట్టణంలోని మహంకాళి కాలనీ నుండి పుష్కర ఘాట్ వరకు నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పుష్కరాలలో భక్తుల సంఖ్య అంచనా ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని,హొవెలుతురు, పారిశుద్ధ్యం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. భక్తుల సంరక్షణ దిశగా పుష్కర స్నానాల ప్రాంతాలలో ముందస్తు అప్రమత్తత చర్యలు చేపట్టాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా గోదావరి నది తీర ప్రాంతాలలో పుష్కరాల కొరకు ప్రభుత్వం 500 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని, క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి పుష్కరాలను భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో స్మశాన వాటిక ఏర్పాటు కొరకు 1 కోటి రూపాయలు కేటాయించి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెన్నూర్ గోదావరి తీరంలో పుష్కర స్నానాలకు రోజుకు 2 లక్షల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని, పార్కింగ్, వాహనాల నియంత్రణ కొరకు అంతర్గత రహదారుల విస్తరణ, మున్సిపల్ పరిధిలోని రహదారుల విస్తరణ, మూత్రశాలలు, దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదుల ఏర్పాటు శాశ్వత ప్రాతిపదికన చేసే విధంగా కార్యచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. పుష్కర ఏర్పాట్లలో భాగంగా ఫిబ్రవరి 2027 నాటికి పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చెన్నూర్ మండల కేంద్రంలో చేపట్టిన ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఇందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో ఆర్.టి.సి. బస్ డిపో ఏర్పాటులో భాగంగా కొనసాగుతున్న పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అరుదుగా దొరికే రక్తాన్ని దానం చేసిన GPO అధికారి

## 11వసారి రక్తదానం. అభినందించిన పలువురు



మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఏప్రిల్ 04: పట్టణంలోని కేశవ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వర్శిని (ఆత్మకూరు గ్రామం) అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఓ నెగటివ్ రక్తం ఎక్కించాలని డాక్టర్ చెప్పడంతో అరుదుగా దొరికే రక్తం కాబట్టి పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్, మల్లేష్ (మున్న)ని సంప్రదించగా గ్రామ పాలన అధికారుల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు, కోరుట్ల రూరా గా విధులు నిర్వహిస్తున్న ముద్దం రాకేష్ కుమార్ (సిరికొండ గ్రామం) సమాచారం తెలుపగ రాకేష్ గారు వెంటనే స్పందించి మెట్పల్లి పట్టణంలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది. అత్యవసర సమయంలో 11వ సారి రక్తదానం చేసి ప్రాణధాతగా నిలిచిన ముద్దం రాకేష్ ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ మల్లేష్(మున్న)కేశవ హాస్పిటల్ డా . సాయికృష్ణ, రెవెన్యూ సిబ్బంది, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

# అందరి ఆరోగ్యంతోనే మెరుగైన సమాజ నిర్మాణం

ఆలేరు .అమృత్ తెలంగాణ: ప్రతి ఒక్కరి ఆరోగ్యంతోనే మెరుగైన సమాజ నిర్మాణం జరుగుతుందని ఆలేరు మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్, పిహెచ్సి వైద్యాధికారి హైమావతి అన్నారు. ఆలేరు పట్టణంలో శనివారం పోచమ్మ దేవాలయం, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం రెండో సెంటర్ వద్ద, పట్టణ ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ వార్డులకు చెందిన ప్రజలు హెల్త్ క్యాంపులో బిపి ,షుగర్ ,థైరాయిడ్, ఇతర సంబంధిత వ్యాధులపై ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకున్నారు. వారికి అనుగుణంగా పిహెచ్సి హెల్త్ సెంటర్ ఉపకేంద్రం వైద్యాధికారి కె.సాయి తేజ మందులు పంపిణీ చేశారు. ఆలేరు పట్టణంలో ఉన్న ఆరోగ్య ఉపకేంద్రలకి సొంత భవనం నిర్మాణం చేపట్టాలని, దానికి స్థలం కేటాయిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ అయ్యేలా చూడాలని మున్సిపల్ చైర్మన్ దృష్టికి డాక్టర్లు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, మెరుగైన ఆరోగ్య నిర్మాణంలో కీలకంగా పని చేస్తాయన్నారు. అనంతరం వైద్య సిబ్బంది మున్సిపల్ చైర్మన్ బీజనా బాలమణి భాస్కర్ , వార్డ్ కౌన్సిలర్లు బొట్ల సంపతు,జట్ట నీరజలకు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# నందన్ అంగన్వాడి కేంద్రానికి కుర్చీలను అందజేసిన కూన రవికుమార్




నందన్ అంగన్వాడి కేంద్రానికి కుర్చీలను విరాళంగా అందజేసిన కూన రవికుమార్

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఏప్రిల్ 4 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని నందన్ గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు కుర్చీలను విరాళంగా అందించిన కున రవికుమార్,

మాట్లాడుతూ పిల్లలకు మంచి పౌష్టికాహారాన్ని అందజేస్తూ వారిని కంటికి రెప్పల కాపాడుకోవాలని వారికి అంగన్వాడీ కేంద్రానికి వెళ్లాలని ఆలోచన వచ్చే విధంగా పిల్లలకు అన్ని విధాల సౌకర్యాలు అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూన హేమలత, ఉప సర్పంచ్ అంగన్వాడీ టీచర్ గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు

# ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ

## పకడ్బందీగా చేపట్టాలి : రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి





అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ ఏప్రిల్ 4, 2026: ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పురోగతి సాధించేలా ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లు, ఏ ఈ ఆర్ ఓ ల తో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో ఓటర్ల మ్యాపింగ్, బూత్ స్థాయి అధికారుల శిక్షణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి సాధించాలని, బూత్ స్థాయి అధికారులు మ్యాపింగ్ త్వరితగతిన చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం జరిగేలా కృషి చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు శిక్షణ అందించాలని, బూత్ స్థాయి ఏజెంట్లకు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు శిక్షణ సంబంధిత మెటీరియల్ అందజేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల పోస్టులు ఖాళీగా ఉండకుండా చూసుకోవాలని, ఎక్కడైనా ఖాళీలు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత అధికారులను నియమించాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను తొందరగా పరిష్కరించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమ సంబంధిత సిబ్బందికి శిక్షణ అందించడం జరిగిందని, జిల్లా ఎన్నికల అధికారి స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో బూత్ స్థాయి ఏజెంట్ల నియామకంపై సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 63 శాతం మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయిందని, పోలింగ్ కేంద్రాల వారీగా కనీసము 50 శాతము మ్యాపింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సరిగా పనిచేయని బూత్ స్థాయి అధికారులను తొలగించడం జరిగిందని, వారి స్థానంలో కొత్త వారిని నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్





జగిత్యాల అమృత్ తెలంగాణ ఏప్రిల్ 04: తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ కరీంనగర్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఆద్వర్యం లో జగిత్యాల వ్యవసాయ మార్కెట్ లో మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ AMC ఛైర్మెన్ గడ్డం నారాయణరెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ మాజీ AMC ఛైర్మెన్ నక్కల రవీందర్ రెడ్డి మార్కెటింగ్ AD ప్రకాష్ DAO భాస్కర్ మార్క్ ఫెడ్ DM హబీబ్ ఎమ్మార్వో రామ్మోహన్ AMC వైస్ చైర్మన్ సయ్యద్ అఖిల్, చిక్కులభూమయ్య ,మహేశ్వర్ రావు, బాలే శంకర్, సురేందర్ నాయక్,పావీజ డైరెక్టర్ లు,కౌన్సిలర్ లు,సర్పంచులు, నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక మళ్లీ వాయిదా

**ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక మూడోసారి వాయిదా పడింది. శనివారం చైర్మన్, వైస్**





అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ చైర్మన్ ఎన్నిక నిర్వాహనకు ఎన్నికల కమిషన్ తేదీ ఖరారు చేయడంతో బిజెపి నలుగురు, బిఆర్ఎస్ ముగ్గురు అభ్యర్థులతో పాటు కాంగ్రెస్ ముగ్గురు, ఇండిపెండెంట్ ఒక్కరు, కిడ్నాప్ కు గురైన బి ఆర్ ఎస్ అభ్యర్థి, ఎక్స్ అఫీషియో అభ్యర్థిగా ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ మొత్తం 13 మంది సభ్యులు ఎన్నికలకు హాజరయ్యారు. ఎన్నికల అధికారిగా జీవరత్నం వ్యవహరించగా పరిశీలకుడిగా పిఓ యువరాజ్ మర్మడ్ వ్యవహరించారు. బిజెపి, బి ఆర్ ఎస్ పార్టీలు కూటమిగా ఏర్పడి బిజెపి అభ్యర్థి అంకం మౌనికను చైర్మన్ అభ్యర్థిగా ప్రతిపాదించగా బిజెపి అభ్యర్థి అంకం మౌనికకు ఏడుగురు సభ్యులు మద్దతు తెలుపగా, కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన చిన్నం సత్యనారాయణకు సైతం ఏడుగురు సభ్యులు మద్దతు తెలిపారని ఎమ్మెల్యే అధికారులను నిలదీయడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో శాంతిభద్రతల సమస్య తలెత్తినదని భావించిన సంబంధిత అధికారులు ఎన్నికలు తదుపరి రోజు ఏప్రిల్ 5వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. కాగా అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో పాటు మద్దతు అభ్యర్థులను వెంట తీసుకొని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అక్కడ నుండి వెళ్లిపోగా బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులు ఆందోళనకు దిగారు. కాస్త ఉద్రిక్త వాతావరణం నెలకొన్నప్పటికీ ఎన్నికలను వాయిదా వేస్తున్నట్లు నోటీసు ఇవ్వడంతో అభ్యర్థులు అక్కడి నుండి వెళ్లిపోయారు.

# శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రాకు ఘన వీడ్కోలు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా శిక్షణ కలెక్టర్‌గా విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న సలోని చాబ్రా కు జిల్లా యంత్రాంగం ఘనంగా వీడ్కోలు పలికింది. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సలోని చాబ్రా తన శిక్షణ కాలంలో జిల్లాలోని వివిధ శాఖల పనితీరును క్షుణ్ణంగా అధ్యయనం చేసి, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు. ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా మాట్లాడుతూ, ఆదిలాబాద్ జిల్లాలో పనిచేయడం తనకు మర్చిపోలేని అనుభవమని తెలిపారు. కలెక్టర్ మార్గదర్శకత్వంలో ఎన్నో విషయాలు నేర్చుకున్నానని, తోటి అధికారులు, సిబ్బంది అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ సలోని చాబ్రాను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. వివిధ శాఖల అధికారులు ఆమెతో తమ పని అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీవో స్రవంతి, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హిట్ బ్యూటీ నడుము నాభి అందాలతో మతి పోగొడుతోంది బాబోయ్



ఇచట వాహనాలు నిలుపరాదు సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయిన అందాల ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి 2022 లో హిట్ 2 తో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ప్రస్తుతం తమిళ సినిమాలో నటిస్తున్న ఈ అమ్మడు ముందు ముందు తెలుగు లో మరిన్ని సినిమాలు చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ అందాల ముద్దుగుమ్మ 2018 సంవత్సరంలో ఫెమినా మిస్ ఇండియా గా ఎంపిక అయిన విషయం తెల్సిందే. అందాల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారు ఎక్కువ శాతం హీరోయిన్స్ గా రాణించలేకపోయారు. కొద్ది మంది మాత్రమే బాలీవుడ్ లో సెటిల్ అయ్యారు. ఇప్పుడు వారిలో మీనాక్షి చౌదరి కూడా నిలిచింది. మీనాక్షి చౌదరి సినిమాల్లో అందాల విందు చేసినా చేయకున్నా సోషల్ మీడియాలో మాత్రం ఓ రేంజ్ లో అందాల విందు చేస్తూ ఉంటుంది. క్లీ వేజ్ షో మొదలుకుని థైస్ ఎక్స్ పోజ్ చేస్తూ నడుము నాభి అందాలను చూపించే వరకు అన్ని విషయాల్లో కూడా ఆమె ముందు ఉంటుంది అంటూ గత ఫొటోలు చూస్తే అర్థం అవుతుంది. తాజాగా మరోసారి మీనాక్షి ఈ ఫొటోలో నడుము నాభి అందాన్ని చూపిస్తూ కుర్రకారును రెచ్చగొడుతోంది. ఇక ఈ అమ్మడి యొక్క క్లీ వేజ్ షో కు మతిపోయినంత పని అవుతుంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. ఈ స్థాయిలో అందాల విందు చేస్తే బాలీవుడ్ లో భవిష్యత్తులో చక్రం తిప్పడం ఖాయం అంటూ మీనాక్షి చౌదరి గురించి నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# తమన్నాని ఇంకా వదలట్లేదు..!



బాలీవుడ్ యాక్షన్ హీరో అజయ్ దేవగన్ చేస్తున్న రైడ్ 2 సినిమాలో తమన్నా స్పెషల్ సాంగ్ చేసిందట. రెండు దశాబ్దాల తర్వాత కూడా తన ఫాం కొనసాగిస్తూ హంగామా చేస్తుంది మిల్కీ బ్యూటీ తమన్నా. అమ్మడు ఇప్పటికి కూడా వరుస సినిమాలు చేస్తూ ఫ్యాన్స్ ని అలరిస్తుంది. త్వరలో ఓదెల 2 తో తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతున్న తమన్నా అటు బాలీవుడ్ లో కూడా అవకాశాలు అందుకుంటుంది. లేటెస్ట్ గా అమ్మడు బీ టౌన్ క్రేజీ సీక్వెల్ లో స్పెషల్ సాంగ్ ఆఫర్ అందుకుందని టాక్. బాలీవుడ్ యాక్షన్ హీరో అజయ్ దేవగన్ చేస్తున్న రైడ్ 2 సినిమాలో తమన్నా స్పెషల్ సాంగ్ చేసిందట. డబ్బు తీసుకుని డేట్స్ ఇవ్వలేదంటూ హీరోపై నిర్మాణ సంస్థ ఫైర్ సౌత్ లో కూడా తమన్నా చాలా స్పెషల్ సాంగ్స్ చేసింది. స్టార్ హీరోయిన్ గా ఉంటూ ఐటం సాంగ్స్ చేసిన హీరోయిన్స్ లో తమన్నా ఎక్కువ క్రేజ్ తెచ్చుకుంది. అదే విధంగా ఇప్పటికీ బాలీవుడ్ లో తమన్నా స్పెషల్ సాంగ్స్ చేస్తుంది. అజయ్ దేవగన్ రైడ్ 2లో తమన్నా సాంగ్ స్పెషల్ ఎట్రాక్షన్ కాబోతుందని తెలుస్తుంది. ఐతే సినిమాలో ఈ సాంగ్ ను విజయ్ గంగూలి కంపోజ్ చేసినట్టు తెలుస్తుంది. తమన్నా చివరగా బాలీవుడ్ లో స్త్రీ 2 లో స్పెషల్ సాంగ్ చేసింది. రైడ్ 2 లో మరోసారి అమ్మడు తన సాంగ్ తో సర్ ప్రైజ్ చేయనుంది. రైడ్ సినిమా సూపర్ హిట్ అవ్వడంతో ఆ సినిమా సీక్వె తో మరో క్రేజీ అటెంప్ట్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమాను రాజ్ కుమార్ గుప్తా డైరెక్ట్ చేశారు. సినిమా మే 1న రిలీజ్ ప్లాన్ చేశారు. రైడ్ సినిమాను తెలుగులో రవితేజ మిస్టర్ బచ్చన్ గా రీమేక్ చేశాడు. కానీ ఆ సినిమా తెలుగు ఆడియన్స్ ని మెప్పించలేకపోయింది. ఐతే రైడ్ 2 సినిమాను తెలుగులో రీమేక్ చేసే ఛాన్స్ లు ఉన్నాయా అంటే కష్టమే అన్నట్టు పరిస్థితులు కనబడుతున్నాయి. ఐతే రిలీజ్ తర్వాత నిజంగానే పాయింట్ బాగుంటే సినిమా చేసే ఛాన్స్ లు ఉండొచ్చు. ఇక కెరీర్ పరంగా తమన్నా మాత్రం వచ్చిన ఏ చిన్న ఛాన్స్ ని వదలట్లేదు. ఐతే కెరీర్ ఇలా ఉంటే అమ్మడు పర్సనల్ లైఫ్ లో రియల్ జోడీని ఫిక్స్ చేసుకుందని వార్తలు రాగా.. మళ్లీ వారి మధ్య దూరం పెరిగిందని టాక్. ఏది ఏమైనా 20 ఏళ్లుగా నటిగా తనను తాను ప్రూవ్ చేసుకుంటూ సక్సెస్ ఫుల్ కెరీర్ సాగిస్తుంది తమన్నా.

# సెల్ఫీ క్వీన్ ఊర్వశి భంగిమ కిల్లింగ్



ఇప్పుడు పసుపు రంగు బాడీ హగింగ్ డ్రెస్ ని తొడుక్కుని సెల్ఫీలకు ఫోజులిస్తూ కనిపించింది. నిరంతరం ఏదో ఒక ప్రత్యేక విషయంతో ఊర్వశి వార్తల్లో నిలుస్తోంది. ఇంతకుముందు వివాదాస్పద వ్యాఖ్యలతో లేదా ఐటమ్ నంబర్లతో వెబ్ లో చర్చగా మారింది. ఇటీవల వరుస ఫోటోషూట్లతో చర్చల్లోకొస్తోంది. తాజాగా ఊర్వశి రౌతేలా తన బిజీ షెడ్యూల్ నుండి కొంత సమయం తీసుకుని పేదలకు ఆహారం అందించే ఏర్పాటు చేయాలని నిర్ణయించుకుంది. ఆకలితో ఉన్నవారికి జిలేబీ వడ్డిస్తున్న వీడియోను తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో పోస్ట్ చేసింది. ఊర్వశి భారీ సంఖ్యలో ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసింది. ఇప్పుడు పసుపు రంగు బాడీ హగింగ్ డ్రెస్ ని తొడుక్కుని సెల్ఫీలకు ఫోజులిస్తూ కనిపించింది. ఊర్వశి నాభి అందాలను ఆవిష్కరించిన తీరు ఆకట్టుకోగా పలుచోట్ల ముత్యాలతో అలంకరణ మతులు చెడగొట్టింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. డాకు మహారాజ్ విజయంతో ఊర్వశి ప్రస్తుతం మోస్ట్ అవైటెడ్ సీక్వెల్ వెల్కమ్ 3 తో బిజీగా ఉంది. అహ్మద్ ఖాన్ దర్శకత్వంలో రూపొందిస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో అక్షయ్ కుమార్, రవీనా టాండన్, దిశా పటాని, సునీల్ శెట్టి, లారా దత్తా, బాబీ డియోల్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్, పరేష్ రావల్, అర్షద్ వార్సీ, రాజ్‌పాల్ యాదవ్, జానీ లివర్, శ్రేయాస్ తల్పాడే, తుషార్ కపూర్ తదితరులు నటిస్తున్నారు. ఈ సిరీస్ లో మొదటి చిత్రం దీని తర్వాత 2015లో వెల్కమ్ బ్యాక్ వచ్చింది. దీనితో పాటు ఊర్వశి వివేక్ చౌహాన్ నటించనుంది.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# దేవకన్యలా.. మిత్రవిందగా.. బేబీ లుక్కు అదిరింది..



! అమ్మడు హీరోయిన్ గా నటించిన ఫస్ట్ సినిమానే సూపర్ హిట్ అందుకుంది. షార్ట్ ఫిలిమ్స్ తో కెరీర్ మొదలు పెట్టి ఆ తర్వాత సినిమాల్లో సైడ్ రోల్స్ చేస్తూ బేబీతో హీరోయిన్ గా సూపర్ హిట్ అందుకున్న భామ వైష్ణవి చైతన్య. అమ్మడు హీరోయిన్ గా నటించిన ఫస్ట్ సినిమానే సూపర్ హిట్ అందుకుంది. ఐతే సెకండ్ మూవీగా చేసిన లవ్ మీ సినిమా మాత్రం ఫెయిల్ అయ్యింది. అయినా సరే అమ్మడు ఏమాత్రం జోష్ తగ్గకుండా సినిమాలు చేస్తుంది. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ తో జాక్ సినిమా చేస్తుంది వైష్ణవి చైతన్య. ఆ సినిమాలో సిద్ధు తో మంచి రొమాంటిక్ ఎంటర్టైనర్ గా సినిమా చేస్తున్నట్టుగా ఉంది. బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్ లో వస్తున్న సినిమా కాబట్టి వైష్ణవి చైతన్య లక్కీగా ఫీల్ అవుతుంది. ఇక సినిమాలతో పాటు సోషల్ మీడియాలో తన ఫోటో షూట్స్ తో అలరిస్తుంది వైష్ణవి చైతన్య. రకరకాల ఫోటో షూట్స్ తో ఫ్యాన్స్ ని మెప్పిస్తుంది. లేటెస్ట్ గా అమ్మడు దేవకన్యగా మారి ఫోటో షూట్ చేసింది. పండగ వైబ్ ని మరింత పెంచేలా వైష్ణవి లుక్ ఉంది. ముఖ్యంగా ఒక మహారాణి లుక్ తో కనిపిస్తుంది వైష్ణవి చైతన్య. ఈ ఫోటోలు చూసిన చాలామంది మగధీరలో మిత్రవిందకు ఏమాత్రం తీసిపోదనేలా ఉందని కామెంట్స్ చేస్తున్నారు. నిజమే అమ్మడి ఫోటో షూట్ ప్లానింగ్స్ ఎవరు ఇస్తున్నారో కానీ యువరాణి గెటప్ లో వైష్ణవి నిజంగానే దేవకన్యలానే కనిపిస్తుంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com